మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం


తాడిపత్రి టౌన్: గాంధీ సర్కిల్ వద్ద జెండాకు వందనం చేస్తున్న డీఎస్పీ చైతన్య

గుంతకల్లు టౌన్: గణతంత్ర వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంపై కమిషనర్ బండి శేషన్న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని శాంతి కపోతాలను ఎగురవేశారు. భారత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఎందరో మహనీయుల త్యాగఫలితంగా దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందన్నారు. మహనీయుల ఆశయసాధన కోసం పాటుపడాలని కోరారు. కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయంపై డీఎస్పీ నరసింగప్ప, వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పీఎస్‌లపై సీఐలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీస్కూల్‌లో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీస్కూల్‌లో ఇంటర్‌స్కూల్ కాంపిటీషన్‌లో భాగంగా నిర్వహించిన విద్యార్థి వక్తృత్వపు, వ్యాసరచన, నృత్యప్రదర్శన పోటీలు నిర్వహించారు. విజేతలకు రోటరీక్లబ్ కార్యదర్శి డిష్‌రాము, దినేష్‌బన్సాలీల సౌజన్యంతో బహుమతులను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ భవాని, వైస్ చైర్‌పర్సన్లు నైరుతీరెడ్డి, మైమూన్, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు త్రిస్లాబన్సాలీ, సభ్యులు శాంతమ్మ, విజయా, రాజ్యలక్ష్మి, శీలామూర్తి, రేణుశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టు ఆవరణలో...
స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఈ.ప్రతిభ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో...
వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. స్వాతంత్య్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగనిరతిని ఆమె కొనియాడారు. వైస్ చైర్‌పర్సన్ మైమూన్, కౌన్సిలర్లు ప్రభాకర్, సుమోబాషా, వక్ఫ్‌బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు అహమ్మద్‌బాషా, మైనార్టీ మాజీ టౌన్‌కన్వీనర్ జమీల్, మౌలా, గఫార్, ఖలీఫా తదితరులు పాల్గొన్నారు.


బుక్కరాయసముద్రం : ఓపెన్ ఎయిర్ జైల్లో ప్రసంగిస్తున్న సూపరింటెండెంట్ చిన్నారావు

గుంతకల్లు రూరల్: తహసీల్దార్, రెవెన్యూ కార్యాలయాల్లో తహసీల్దార్ రాము, ఎంపీడీఓ జాషువా జాతీయ జెండా ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీపీ మాధవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈవో దొడ్డ వెంకటేశ్వరరెడ్డి జాతీయ పథాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలో గురువారం గణ తంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. గుత్తి చర్చి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ రవి నాయక్, పాస్టర్ రెవరెండ్ డేవిడ్ నాయక్, హెచ్‌ఎం ప్రేమావతి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మాజీ సైనికుల కార్యాలయం వద్ద అధ్యక్షుడు రామ్మూర్తి, జయరాం, తహసీల్దార్ మహబూబ్ బాషా, గాంధీ సర్కిల్ వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు, పోలీసు స్టేషన్‌లో సీఐ వెంకటరామిరెడ్డి, ఏడీజే కోర్టులో ఏడీజే కబర్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, చైర్‌పర్సన్ శరత్ చంద్ర, వన్నూర్‌బీ, ట్రాన్స్‌కో డీఈ కార్యాలయంలో డీఈఈ రాజశేఖర్, సెబ్ పోలీసు స్టేషన్‌లో సీఐ వరలక్ష్మి, సీడీపీఓ కార్యాలయంలో ఏసీడీపీఓ ఢిల్లీశ్వరి, గాంధీ సర్కిల్ వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ ఎల్లప్ప, ఏడీఏ, ఏఓ కార్యాలయాల్లో ఏడీఏ నారాయణ, ఏఓ ముస్తాక్ అహ్మద్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

గుత్తి రూరల్: పట్టణంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్, వెలుగు, రైతు ఉత్పత్తి సంఘం కార్యాలయాలతో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలు రుఖియా బేగం, ఎంపీపీ విశాలాక్షి, ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు, తహసీల్దార్ మహబూబ్ బాషా, డిప్యూటీ తహసీల్దార్ హాజీవలి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజ్‌కుమార్, ఏఈ మంజునాథ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ జేటీఓ మనోహర్ పాల్గొన్నారు.


గుంతకల్లు టౌన్: జెండా ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రతిభ

పామిడి: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం 74వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా జాతీయపతాకాన్ని ఎగురవేసి జెండా వందనం గావించారు. విజేత విద్యార్థులకు బహుమతులతో ప్రోత్సహించారు.

శింగనమల: మండలంలో గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. శింగనమలలో తహసీల్దార్ కార్యాలయంపై ఈశ్వరమ్మ, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీడీఓ నిర్మలాకుమారి, వ్యవసాయ కార్యాలయంపై ఏఓ చిన్నమ్మ, ఐసీడీఎస్ కార్యాలయంపై సీడీపీఓ ఉమాశంకరమ్మ, మండల విద్యాశాఖాధికారి కార్యాలయంపై ఎంఈఓ నరసింహరాజులు, సీహెచ్‌సీపై డాక్టర్ రమణ నాయక్ జాతీయ పతాకం ఎగుర వేశారు. వైకేపీ, పోలీస్‌స్టేషన్, సర్కిల్ పోలీస్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ అధికారులు జాతీయ పతకాలను ఎగురవేసి వందనం సమర్పించారు.

యల్లనూరు: తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు శ్వేత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈఓ చంద్రశేఖర్, గ్రంథాలయంలో లైబ్రరియన్ ప్రకాష్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ వెంకటపతి, కస్తూర్బా విద్యాలయంలో ప్రత్యేకాధికారి మాధవి జెండా ఆవిష్కరించి వందనం సమర్పించారు.

గార్లదిన్నె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్,ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ విజయ భాస్కర్, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, ఏపీఓ నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

నార్పల: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం 74వ గణతంత్ర వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. నార్పల మేజర్ పంచాయతీ కార్యాలయంలో అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, సర్పంచు మన్నీల సుప్రియ, ఎంపీపీ నాగేశ్వరావు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీడీఓ దివాకర్, ఎంఈఓ కృష్ణయ్య, ఈఓఆర్డీ లక్ష్మినరసింహ, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, నాయకులు మన్నీల శివయ్య, నారాయణరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 74వ గణతంత్ర వేడుకలు గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహల్దార్ మోహన్‌కుమార్, ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, ఎంపీడీఓ తేజోత్స్న, డాక్టర్ లక్ష్మి స్వాతి, ఏఓ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంఈఓ గురుప్రసాద్, ఏపీఎం మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. రెడ్డిపల్లి ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ పరిశోధనా కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి రెడ్డిపల్లి పాలిటెక్నిక్ కళాశాలపై ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవి, రేకులకుంట పరిశోధనా కేంద్రంలో ప్రధాన శాస్త్రవేత డాక్టర్ సహదేవరెడ్డి, జాతీయ జెండా ఎగుర వేశారు. జిల్లా జైలులో సూపరింటెండెంట్ రహ్మాన్, ఓపెన్ ఎయిర్ జైలులో సూపరింటెండెంట్ చిన్నారావు జాతీయ జెండాను ఎగుర వేసి గీతాలాపన చేశారు. రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ బాలకృష్ణ, టీపీఓ రంజిత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు.


తాడిపత్రి టౌన్: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతకానికి వందనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, అధికారులు

పుట్లూరు: మండలవ్యాప్తంగా గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో తివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. సూరేపల్లిలో సర్పంచ్ ఉలికల్లు రాజేశ్వరీ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

తాడిపత్రి టౌన్ : పట్టణంలో గురువారం 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలో జెండా ఎగుర వేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులు, వార్డు సచివాలయ సెక్రటరీలు , పారిశుధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. స్థానిక గాంధీ సర్కిల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో డీఎస్పీ చైతన్య జాతీయ పతావిష్కరణ చేశారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు సురేంద్రనాథ్, కార్యదర్శి ఆశ్వర్థ రంగయ్య, కోశాధికారి రాజా తదితరులు పాల్గొన్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

యాడికి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీఓ కార్యాలయం, నం:1 సచివాలయంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు జెండా ఎగుర వేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ హనుమాన్‌నాయక్, యాడికి, రాయలచెరువు ప్రభుత్వ ఆసుపత్రు లలో వైద్యాధికారులు ప్రవీణ్ కుమార్, దేవరాజన్, ఎంఆర్సీలో ఎంఈఓ కాశెప్ప జెండా ఎగురవేశారు. కేజీబీవీలో విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో యాడికి సర్పంచు అనూరాధా, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, రామ్మోహన్, నాగరాజు, గుంతా రామాంజనమ్మ, వెంకటరాముడు, యాడికి ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించి చిన్నారులకు మిఠాయిలను పంపిణీ చేశారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభకనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీచేశారు. కొట్టాలపల్లి ప్రాథమికపాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

పెద్దవడుగూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఈరమ్మ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కుళ్ళాయిస్వామి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి , ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ రాముడు, జెడ్పీ పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌బాబు, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ శ్రీనివాసబాబు జాతీయ జెండా ఎగురువేశారు. విద్యార్థులకు పలు రకాల క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.


గుంతకల్లు టౌన్: జెండా ఆవిష్కరిస్తున్న వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి



పెద్దవడుగూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న తహశీల్దార్ ఈరమ్మ


పుట్లూరు: విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాజేశ్వరి

క్లుప్తంగా

ప్యాకెట్ డైరీ ఆవిష్కరణ

గుంతకల్లు రూరల్: ఆలిండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎల్ఆర్ఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్యాకెట్ డైరీని గురువారం స్థానిక శాంతినగర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. స్టేషన్ మాస్టర్ డానియల్ జార్జ్, ట్రిపుల్ సి జాన్ మునిష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎంవీ రమణ, ట్రెజరర్ చంద్రశేఖర్ బాబు, ఇతరులు పాల్గొన్నారు.

నెట్టికంటుడికి రింగ్‌బెల్ బహూకరణ


రింగ్‌బెల్‌ను అందిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: హైదరాబాద్‌కు చెందిన స్వర్ణలత ఆమె కుటుంబ సభ్యులు గురువారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి రింగ్‌బెల్‌ను విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా దాతల పేరున ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ


మానవహారం ఏర్పాటు చేసిన విద్యార్థులు

గుత్తి: పట్టణంలో గురువారం పద్మావాణి పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రతపై భారీ అవగాహన ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బాబు నేతృత్వంలో ఉపాధ్యాయులు, సుమారు 600 మంది విద్యార్థులు పాఠశాల వద్ద నుంచి కెపీఎస్ థియేటర్ , ఎస్‌బీఐ బ్యాంకు, రాయల్ సర్కిల్ మీదగా గాంధీ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ సర్కిల్ వద్ద మానవ హారం చేపట్టారు. తాగి డ్రైవ్ చేయవద్దని, ఓవర్ స్పీడ్ వెళ్లవద్దని, సెల్ ఫోన్ డ్రైవ్ చేయవద్దని నినాదాలు చేశారు.

ప్రజలకు ఇంకేం చేయగలమో తెలుసుకునేందుకే పాదయాత్ర

- గద్వాల దొంగలు జేసీ సోదరులు
- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: నియోజకవర్గ ప్రజలకు ఇంకేం కావాలో తెలుసుకునేందుకే ప్రజా సంక్షేమ యాత్ర చేపట్టినట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. కాశేపల్లిలో గురువారం ప్రజా సంక్షేమ పాదయాత్ర ప్రారంభం సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గత 30 ఏళ్లలో నియోజక వర్గంలో జేసీ సోదరులు చేయని అభివృద్ధి, సంక్షేమాన్ని చేయగలిగామన్నారు. పెద్దవడుగూరు మండలంలో మూడేళ్లలో రెండు కార్ల పంటలకు సాగు నీళ్లిచ్చిన ఘనత తమదన్నారు. కానీ జేసీ సోదరులు వారి తోటలకు తప్ప ఇతరులెవరికీ నీరు అందించలేదని గుర్తు చేశారు. పత్తి పంటకు ఏకంగా రూ.78 కోట్ల ఇన్సూరెన్స్ అందిందన్నారు. జేసీ సోదరులు గద్వాల దొంగలని, వారికి దోచుకోవడం బాగా తెలుసని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎద్దేవా చేశారు. తమకు ఎదురొడ్డి నిలిచిన వారిని బెదిరించి దోచుకున్న సొమ్ము, రాయించుకున్న బాండ్లు వంటి విషయాలు చాలానే ఉన్నాయన్నారు. జేసీ ఇంటి వద్ద గతంలో ఉద్యోగాలు అడగవద్దు అన్న బోర్డు ఏర్పాటు చేసిన ఘనులన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపునకు కారణం డీఎస్పీ, పోలీసులు అన్న జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇప్పుడు డీఎస్పీపై ప్రయివేట్ కేసులు వేయిస్తుండడం దేనికి సంకేతమో ప్రజలు ఆలోచించాలన్నారు. నాగాలాండ్ నుంచి అక్రమంగా వాహనాల కొనుగోలు, ఫోర్జరీ రిజిస్ట్రేషన్లు, అమ్మకాలు సాగించిన జేసీ సోదరుల పెద్ద దొంగతనం కంటే మనం చేసే చిన్న దొంగతనాలు ఏమంత పెద్దవికాదన్న ధైర్యంతోనే దొంగలు తాడిపత్రిలో చోరీలు చేస్తున్నట్లు ఉందన్నారు. పూర్వం బ్రాహ్మణులకు చెందిన స్థలం రికార్డులను తారుమారు చేసి, ఆక్రమించుకున్న ఘనులు జేసీపీఆర్ అన్నారు. ఎన్ఓసీ ఇచ్చే అధికారం కలెక్టర్‌కు ఉంటుందని, అయితే డీఆర్ఓ ఇచ్చారని, అది కూడా ఓ భూస్వామికి ఇచ్చారని, దానిని తన కుమారుడి పేరుమీద మార్చుకున్నారంటూ ఇదెక్కడి న్యాయం ప్రజలే ఆలోచించాలన్నారు. చాగల్లులో ఒక్క చుక్కనీరు నింపిన పాపాన పోలేదన్నారు. నేడు నిండుకుండలా చాగల్లు డ్యాం ఉందన్నారు. జేసీ సోదరులు చేసిన అక్రమాల పుణ్యమాని ఇప్పుడు సీబీఐ, ఈడీ వంటి ఉన్నతస్థాయి దర్యాప్తు సంస్థలు తాడిపత్రికి వస్తున్నాయన్నారు. తాను మూడేళ్లలో చేసిన అభివృద్ధిని వివరిస్తానని, 30 ఏళ్లలో జేసీ బ్రదర్స్ చేసిన అభివృద్ధిని చెప్పాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు

నేనెప్పుడో గెలిచా....
ప్రజా సంక్షేమయాత్ర చేస్తున్నానని తెలిసి ఇటీవల మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పత్రికా ముఖంగా తనకు బెస్టాఫ్‌లక్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. అందులో పెద్దవడుగూరు మండలంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బాగానే అభివృద్ధిని ముందుకు తీసుకువెళుతున్నాడని, మరిన్ని పనులు చేయాలని తాను కోరుతున్నానని, ఆరోగ్యం బాగాలేకపోయినా పాదయాత్రకు ముందుకు వెళ్లడం పట్ల బెస్టాఫ్ లక్ అని పేర్కొన్న విషయమై తాను ఎన్నడో వారి దృష్టిలో గెలుపొందానని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


శ్రీచింతల వెంకటరమణస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

తాడిపత్రి టౌన్ : పెద్దవడుగూరు మండలం కాశేపల్లిలో తలపెట్టిన ప్రజా సంక్షేమ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే పట్టణంలోని బుగ్గరామలింగేశ్వరస్వామి, చింతల వెంకటరమణస్వామి ఆలయాల్లో గురువారం ఎమ్మెల్యే దంపతులు కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి రమాదేవి, వారి కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు ఆలయాల కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే దంపతులకు స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కాన్వాయిగా నాయకులు, కార్యకర్తలతో వాహనాల్లో పెద్దవడుగూరుకు బయలుదేరారు. కార్యక్రమంలో ఆలయాల కమిటీ చైర్మన్లు బాణా నాగేశ్వరరెడ్డి, ఆంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం
యాడికి: ప్రజా సంక్షేమయాత్రకు బయలు దేరిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి గురువారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు, కార్య కర్తలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సర్పంచులు పద్మనాభరెడ్డి, సంజీవరాయుడు, వైస్ ఎంపీపీ చెన్నప్ప, డీసీఎంఎస్ కమిటీ సభ్యుడు జగదీష్‌చౌదరి, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, నాయకులు నాగేష్, రామకృష్ణ పరమహంస, చిన్న వెంకటనాయుడు, వెంకట రామిరెడ్డి, కోనా జగదీస్, కోనా వెంకటశివారెడ్డి, గుడిపాడు చలమారెడ్డి ఉన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

గుత్తి: ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్న మహబూబ్ బాషాను పట్టణంలోని మాజీ సైనిక ఉద్యోగుల కార్యాలయంలో గురువారం మాజీ సైనిక ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు తహసీల్దార్ సేవలను కొనియాడారు. మాజీ సైనిక ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ జింకా రామమూర్తి, సెక్రటరీ కృష్ణయ్య, కోశాధికారి లక్ష్మీపతి, జయరాం, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్స్‌కు గుర్తింపు రావాలి
గుంతకల్లు రూరల్: సమాజంలో ట్రాన్స్‌జెండర్స్‌కు గుర్తింపు రావాలని, వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆర్డీటీ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ట్రాన్స్‌జెండర్ గీతకు ప్రభుత్వం ఇంటి స్థలాన్ని మంజూరు చేసిన నేపథ్యంలో ఆ స్థలంలో ఆర్డీటీ, దాత సహకారంతో గీత సొంత ఇంటిని నిర్మించారు. ఈక్రమంలో గురువారం నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్డీటీ ఉమెన్ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్స్‌ను సమాజంలో అందరితో సమానంగా చూస్తూ వారికి తగిన గౌరవం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఏటీఎల్ వరకుమార్, ఇతర సిబ్బంది, పట్టణంలోని ట్రాన్స్‌జెండర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతీదేవి జయంతి
పామిడి: పట్టణంలోని భోగేశ్వరాలయం, సరస్వతీ ఉన్నత విద్యామందిరం, నిట్టూరు నిలయంలో సరస్వతీదేవి జయంతిని పురస్కరించుకుని వసంత పంచమిని ఘనంగా నిర్వహించారు. స్థానిక భోగేశ్వరాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సోమశంకర శర్మ, రామశర్మ, చంద్రా, అనిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతీ ఉన్నత విద్యామందిరం పండితులు భాస్కర్‌రావు, హెచ్‌ఎం తులసీబాయి ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమాల్లో శ్రీనివాసరావు, రత్నమయ్య, చౌడయ్య, సునీల్‌కుమార్‌రెడ్డి, హెచ్‌ఎంలు శ్రీనివాసన్, ఓంకార్, కవి నారాయణమూర్తి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రొజెక్టర్ వితరణ
పామిడి: పట్టణంలోని టీసీ హైస్కూల్‌కు 1997–98 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ప్రొజెక్టర్ వితరణగా ఇచ్చారు. గురువారం రూ.35 వేలు విలువ చేసే ప్రొజెక్టర్‌ను హెచ్‌ఎం బేబికి అందజేశారు. భవిష్యత్‌లో స్కూల్ అభ్యున్నతికి తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు అన్నారు. పూర్వ విద్యార్థులు కబీర్, మారుతి, శ్యామ్‌కుమార్, ధను, వెంకటేష్, నారాయణమూర్తి, బాలాకుమార్, దివ్యేశ్వర్, ఉపాధ్యాయులు రామాంజనేయులు, రామాంజనమ్మ, తస్లీమ్, రాధిక తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్ల పంపిణీ

గుంతకల్లుటౌన్: షికారీ కాలనీవాసులకు గురువారం శివప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లను అందజేశారు. కౌన్సిలర్ వై.సుధాకర్, ప్రభుత్వాస్పత్రి వైద్యుడు జయవర్ధన్ రెడ్డి శివప్రియ ఫౌండేషన్ అధ్యక్షురాలు మనోప్రియ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గుంతకల్లు రూరల్: గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడు వీకే సుధీర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని వైటీ.చెరువు గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గేట్స్ కళాశాల కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ఎండీ రఘునాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో నాగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ ప్రవీన్ కుమార్, గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ శివప్రసాద్ 200 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరవింద్, అధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో ఎస్ఆర్ఐటీ విద్యార్థి


ఢిల్లీ ఎన్‌సీసీ డీజీ గుర్‌బీర్‌పాల్ సింగ్ నుంచి అవార్డు అందుకుంటున్న నితీష్

బుక్కరాయసముద్రం: రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ (అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బీటెక్ థర్డ్ ఇయర్ విద్యార్థి నితీష్‌కుమార్ ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ తెలిపారు. నితీష్‌కుమార్ నాలుగు నెలల వ్యవధిలో 7 శిక్షణా శిబిరాల్లో పాల్గొని గ్రూప్ డ్యాన్స్, నేషనల్ ఇంటిగ్రేషన్ అవేర్నెస్ పోగ్రాంలో ప్రదర్శన ఇచ్చాడన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో తన డ్యాన్స్ రొటీన్‌ను కాంటిజెంట్ హోదాలో ప్రదర్శించాడన్నారు.

మద్యం రవాణాదారుల అరెస్టు

తాడిపత్రి: ఈ నెల 21న ఆటోనగర్ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం కేసులో ముగ్గురిని గురువారం అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. పుట్లూరు మండలానికి చెందిన రామనాథరెడ్డి, చింతలపల్లెకు చెందిన రామాంజు రెడ్డి, తాడిపత్రి గన్నెవారి కాలనీకి చెందిన పెద్దన్న గోవా నుంచి మద్యం రవాణా చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.